# కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక 5వ అధ్యాయము

భూమి మీద మనగుడారమైన ఈ నివాసము శిధిలమై పోయినను, చేతిపని కాక దేవుని చేత
కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము. 2 మనము
దిగంబరులము కాక వస్త్రము ధరించు కొనిన వారముగా కనబడుదుము. కాబట్టి పరలోకమునుండువచ్చు
మన నివాసము దీనిపైన ధరించుకొన నపేక్షించుచు దీనిలో మూల్గుచున్నాము. 3 ఈ గుడారములో నున్న
మనము భారము మోసికొని మూల్గు చున్నాము. ఇది తీసివేయవలెనని కాదు గాని మర్త్యమైనది జీవము చేత
మ్రింగివేయబడునట్లు, 4 ఆ నివాసమును దీనిపైన ధరించుకొన గోరుచున్నాము. 5 దీని నిమిత్తము మనలను
సిద్ధపరచినవాడు దేవుడే మరియు ఆయన తన ఆత్మ అను సంచకరువును మన కనుగ్రహించి యున్నాడు. 6
వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచు కొనుచున్నాము. 7 గనుక ఈ దేహములో
నివసించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా ఉన్నామని ఎరిగియుండియు, ఎల్లప్పుడు ధైర్యము
గలవారమై యున్నాము. 8 ఇట్లు ధైర్యము కలిగి ఈ దేహమును విడిచిపెట్టి ప్రభువునొద్ద నివసించుటకు
ఇష్టపడుచున్నాము. 9 కావున దేహమందున్నను, దేహమును విడిచి పెట్టినను ఆయన కిష్టులమై
యుండవలెనని మిగుల అపేక్షించుచున్నాము. 10 ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి
మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో తాను జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు
మనమందరమును క్రీస్తు న్యాయపీఠము యెదుట ప్రత్యక్షము కావలయును.

### క్రీస్తు ప్రేమ దాని ఉద్దేశము, శక్తి

11 కావున మేము ప్రభువు విషయమైన భయము నెరిగి మనుష్యులను ప్రేరేపించు చున్నాము. మేము
దేవునికి ప్రత్యక్షపరచబడిన వారము మీ మనస్సాక్షులకు కూడ ప్రత్యక్ష పరచబడియున్నామని నమ్ముచున్నాను.
12 మమ్మును మేమే మీ యెదుట తిరిగి మెప్పించుకొనుట లేదు గాని, హృదయమునందు అతిశయపడక పై
రూపమునందే అతిశయపడువారికి ప్రత్యుత్తరమిచ్చుటకు మీకు ఆధారము కలుగవలెనని మా విషయమై మీకు
అతిశయ కారణము కలిగించుచున్నాము. 13 ఏలయనగా, మేము వెఱ్ఱివారమైతిమా, దేవుని నిమిత్తమే
స్వస్థబుద్ధి గలవారమైతిమా, మీ నిమిత్తమే. 14 క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది.
ఏలాగనగా, అందరి కొరకు ఒకడు మృతి పొందెను గనుక, అందరును మృతి పొందితిరనియు. 15
జీవించువారిక మీదట తమ కొరకు కాక, తమ నిమిత్తము మృతినొంది తిరిగి లేచినవాని కొరకే జీవించుటకు
ఆయన అందరి కొరకు మృతిపొందెననియు నిశ్చయించుకొనుచున్నాము.

### క్రీస్తునందలి నూతన జీవము

16 కావున ఇక మీదట మేము శరీర రీతిగా ఎవరినైనను ఎరుగము మేము క్రీస్తును శరీర రీతిగా
ఎరిగియుండినను ఇక మీదట ఆయనను ఆలాగు ఎరుగము. 17 కాగా ఎవడైను క్రీస్తు నందున్నయెడల వాడు
నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను 18 సమస్తమును దేవుని వలననైనవి. ఆయన
మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధాన పరచుకొని, ఆ సమాధాన పరచు పరిచర్యను మాకు
అనుగ్రహించెను. 19 అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారి మీద మోపక, క్రీస్తు నందు లోకమును
తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను.

## సమాధాన సందేశము

20 కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై- దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బ్రతిమాలు కొనుచున్నాము. 21 ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి యగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.